# అదీ కథ

చావలి వెంకటశాస్త్రి

అసలు నేనా విషయాన్ని పట్టించుకునే వాణ్ణి కాను. కాని ఆ యిల్లుకూడా మాయింటి ముందరే అవటంవల్ల యీ విషయాలు వాటంతటవే తెల్సినయి.

మొదట్లో ఆయన పిల్లలకోసం పడే రెపరెప నన్నాకర్షించింది. సాధారణంగా పిల్లలు లేని వాళ్ళు ప్రపంచంలో పిల్లలకోసం అని ఆచరించే న్యాయసమ్మతమైన పద్ధతులు ఆయన అన్నీ చేశాడు. సన్యాసుల తాయెత్తుల్ని ఆయన విశ్వసించాడు చివరకు యింట్లో దరిద్రమేదో వుందని జపాలు కూడా చేయించాడు.

ఈ విషయమే నన్ను ఎక్కువగా ఆకర్షించింది. చివరకు ఆ సుబ్బారావుగారు తనకు పిల్లలు కలగరని నిరాశచేసుకుని పక్కయింటివాళ్ళ నాలుగేళ్ళ పిల్లను దగ్గరకు తీశాడు. దగ్గరకు తీయడమే విటి, ఆ అమ్మాయి తన స్వంత పిల్ల అన్నట్లుగా వ్యవహరించాడు.

ఇక్కడే వచ్చింది చిక్కు. ఆ అమ్మాయి కేవలం అనాకారి కావటం నాకు కష్టమేసింది. (నిజానికి యిట్లా వుండటంవల్లనే నన్నాకర్షించిందేమో!) ఆ అమ్మాయి పొందతూన్న ఆదరణ ఆపేక్షలకు కనక ఆ అమ్మాయి కొంచెం ముక్కూ మొహమూ తీరుగా వున్నట్లయితే యెంతో బాగుండేది కదా అనుకున్నాను.

నా భార్య యీ విషయంచూసి నన్ను సాధిస్తుండేది. నేను పిల్లలమీద కనబర్చాల్సినంత ఆపేక్షగా వుండటంలేదట. నాకసలు వాళ్ళమీద అభిమానమేలేదట. నన్ను సాధిస్తున్నట్లుగా "ఆ యెదురింటాయన మన పిల్లనయినా దగ్గరికి తీస్తే బాగుండు" అంది. నేను "ఎందుకూ" అంటూ నను




ఆరోగ్యజీవనము

మీ అందుబాటులోనే వుంది

మనం ప్రకృతికి దూరమౌతున్నాము

అటులనే ఆరోగ్యానికినీ

కాని, గృహిణి ఆరోగ్యముగ వుండనియెడల మొత్తము గృహమే అనారోగ్యమై అనాకర్షవంతమై వుంటుంది. స్త్రీ ఆరోగ్యమును ఏ పరిస్థితులందైనను కాపాడుకోవాలి. స్త్రీకి ఆరోగ్యజీవనము అందుబాటులోనే వుంది.

"లోధ్ర" స్త్రీలకు ఆరోగ్యజీవనమును ప్రసాదిస్తుంది. లోధ్ర సేవనము గర్భాశయ రోగములను నిర్మూలించి సౌందర్య సౌఖ్యజీవనమును ప్రసాదిస్తుంది.

సుదతుల సౌఖ్య సౌందర్య జీవనమునకు

లోధ్ర

కేసరి కుటీరం లిమిటెడ్., మద్రాసు.

తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజెంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.

# దొంగనిల్వల, దొంగలాభాల నిరోధమునకు 1943 లో చెయ్యబడిన చట్టములోని

## ప్రధాన అంశాలు

స్పష్టంగా కంట్రోలుక్రిందలేని సరుకులను దొంగలాభాలకు అమ్మకుండా, వాటిని దొంగతనంగా నిల్వచెయ్యకుండా అడ్డుపెట్టే నిమిత్తము ఈ చట్టము అమలు జరపవలసివచ్చింది. ఈ చట్టమును అమలుజరిపే ఉద్యోగి —కంట్రోలర్ జనరల్, సివిల్ సప్లయిస్, బొంబాయి. ఇందునిమిత్తము ఆయనకు ఇండియా ప్రభుత్వపు ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్ శాఖవారు విశేషంగా అధికారాలు యిచ్చారు.

వస్తువులను కొనుక్కొనేవారయిన మీయొక్క కాపుదలకు ముఖ్యంగా ఉద్దేశింపబడిన ఈ చట్టముయొక్క వివరాలను పూర్తిగా తెలుసుకొనుడు.

### వర్తకుడు

1 దిగుమతిఅయిన సరుకు ధరకుగాని, ఉత్పత్తికోసం గాని ఖర్చుపెట్టిన డబ్బునకు కొంత కమిషను చేరుస్తాడు. యుద్ధానికిపూర్వం వ్యాపారంలో ఎంతకమిషను చేర్చేవాడో అంతకంటె ఎక్కువచేర్చుటకు వల్లకాదు. కాని, కొన్ని సందర్భాలలోమాత్రం సివిల్ సప్లయిల కంట్రోలరు అనుమతితో నూటికి 20 పైన చేర్చటంవుంటుంది.

2 పది రూపాయలకుపైన ఎంత అమ్మినప్పటికీ రసీదు యివ్వాలి.

3 అడిగినప్పుడు అంతకు తక్కువ అమ్మకములకైనా సరే రసీదు యివ్వాలి.

4 సరుకును కొంత పరిమితికంటె ఎక్కువ నిలువ వుంచరాదు.

5 సాధారణంగా సరుకు అమ్మను అనకూడదు.

### కొనేవారికికూడా బాధ్యతలున్నాయి

సరుకు కొనేవారు 7 వ సెక్షనులో తెల్పబడిన సరుకును తనకు తన కుటుంబానికి మూడునెలలకు సరిపోయేకంటె ఎక్కువ నిలువచెయ్యరాదు. అల్లాగచేయడం నేరము. శిక్షపడుతుంది.

ఈ వాస్తవ విషయాలను జాగ్రత్తగా చదవండి. మీరుకొనే వస్తువులకు మితిమీరిన ధరలు యివ్వవద్దు. కొత్తకంట్రోలు నిర్ణయాలకొరకు ఎదురు చూడండికూడా. అదేశ్రద్ధతో. కొత్తతరగతుల వస్తువులపై కంట్రోలు పెట్టడానికి ప్రభుత్వం పరిశీలిస్తూ వుంటుంది.

తను దగాపడినట్లు తోచిన కొనుగోలుదారు, లేదా కంట్రోలు ఉత్తరువును వర్తకుడు అతిక్రమించినట్లు అనుమానించినవారు స్థానిక అధికారులకో, ఈ కార్యాలయానికో ఫిర్యాదుచెయ్యాలి. చట్టం ప్రకారం దోషులను వెన్వెంటనే విచారణచేస్తారు. వారికి జరిమానాయో, 5 సంవత్సరములవరకు జెయిలుశిక్షనో, నిల్వసరుకును వశపరుచుకొనడమో, లేదా ఈ మూడుశిక్షలనో విధిస్తారు.

షరా: కొన్ని నేరాలలో దోషం చెయ్యలేదని ఋజువుచేసుకొనే భారం దోషంఆరోపణ అయినవానిపై వుంటుంది. ప్రాసిక్యూషనువారు కాక, తను నిర్దోషినని అతడు ఋజువు చేసుకోవాలి.

> **ఆరుమంది పెద్దషాపు యజమానులకు శిక్షలు**
>
> దేరాడున్, అక్టోబరు 8
>
> దొంగనిల్వల, దొంగలాభాల చట్టమును అతిక్రమించినందుకు దేరాడూన్‌లో ప్రసిద్ధ షాపుయజమానులు ఆరుమందికి సిటీ మేజస్ట్రేటుకోర్టులో శిక్షలు విధించబడ్డాయి. వారికితోడు, ఇంకా పదిమందికి శిక్షలు వెయ్యబడ్డాయి. వీరు 35 రూపాయలు మొదలు 1000 రూపాయలవరకు జరిమానాలు చెల్లించుకోవాలి.

దొంగనిల్వలుచేసినందుకు, దొంగలాభాలు పొందినందుకు రోజురోజుకు ఎక్కువమందికి శిక్షలు పడుతున్నాయి. గవర్నమెంటు ఇన్‌స్పెక్టర్లు కొత్తకొత్త షాపులలో తణిఖీలు చేస్తున్నారు.

**యదార్థములు**

**తెలుసుకోండి**

**మీ హక్కులను**

**కోరండి**

ఇండస్ట్రీస్ అండ్ సివిల్ సప్లయిస్,

న్యూఢిల్లీ, శాఖవారి ప్రకటన

**HOARDING & PROFITEERING**

**HPPO**

**PREVENTION ORDINANCE**

AAA 1324 IG

కుందో, ఏంపాడో, "ఎవర్నన్నా పిలిపించి కనుక్కోక పోయినావా" అన్నాను. నివ్వెరపోయింది. "ఈ మొహాలకేనా అట్లాంటి అదృష్టం" అంది అవతల ఆ నాలుగేళ్ళపిల్ల అనుభవిస్తూన్నదంతా నేను గ్రహించాలనే వుద్దేశంతో.

ఇతర్లకూ అట్లానే అన్పిస్తుంది. ఆ సుబ్బారావు గారు తనకు పిల్లలు లేకపోయినారని దిగులుపడి యింక జీవితం అంతా వ్యర్థమయిందనుకుని నిరాశ పడి ఆ అమ్మాయిని దగ్గరకు తీసిన రకమాయెను! ఆయనకు తన స్వంత పిల్లలమీద వుండదగిన అపేక్షంతా ఆ పాపమీద వొలకబోస్తున్నాడు. నా బోటివాడికేం వుంటుందీ వచ్చే జీతం తక్కువాయెను. నలుగురు పిల్లలాయెను, వీళ్ళకేం పెట్టగలను! ఏవిధంగా వాళ్ళని సంతోష పెట్టగలను! ఎప్పుడూ విసుగుపుట్టుంది. అందులో వీళ్ళు ఆ అమ్మాయికి జరిగినట్లుగా జరపమంటారు. నాకెట్లా సాధ్యపడ్తుంది. నాపద్ధతులు చూస్తే యితర్లు నాకు పిల్లలమీద ఆపేక్షలేగని అనుకుంటారు.

అదెందుకో కొన్నాళ్ళకు నాక్కూడా ఆ అమ్మాయిమీద అసూయ కలిగింది. ఆ అమ్మాయి కోరింది అలిస్యం — అవన్నీ వెంటనే అమర్తుండేవి. ఆ అమ్మాయి గూడా సుబ్బారావుగారి దగ్గర అట్లానే మాలిమి అయింది. ఆ పాపకు ఎన్నో ఆట వస్తువులు, కొత్త చొక్కాలు, పిప్పరమెంట్లు, చేతులకు రకరకాల గాజులు — ఒకటేమిటి ఎన్నో తెస్తుండేవాడు.

ఆ అమ్మాయిని పొద్దున్నే సైకిలుమీద కూర్చోపెట్టుకుని వూరంతా తిప్పేవాడు. నిద్ర లేవగానే పాప ఆయన దగ్గరకు వచ్చేది. మొహం కడుక్కోవటం గూడా ఆయన దగ్గిరే. ఆయనే స్వయంగా పళ్ళు తోమేవాడు. అన్నం తినటంకూడా వాళ్ళింట్లోనే. సాధారణంగా ఆ అమ్మాయి అసలు తల్లిదండ్రుల యింటికి వెళ్ళేది కాదు. ఎప్పుడన్నా కనక సుబ్బారావుగారు వూళ్ళో లేకపోతే యింక ఆ పిల్ల వేసే ప్రశ్నలకు సమాధానం చెప్పటం కష్టం. అన్నం తినటం దగ్గర్నుంచి నిద్రపోవటం దాకా అమిత మారాం చేసేది.

సుబ్బారావుగారికి కూడా పరాయి వూరుపోతే తోచేది కాదు. వెంటనే వచ్చేవాడు. అసలు ఆ అమ్మాయిని ఎత్తుకోని రోజున ఆయన కెట్లాగానో వుండేది. ఆ అమ్మాయికీ అంతే!

ఒక్కోసారి రాత్రిళ్లు ఆ అమ్మాయి అర్ధరాత్రప్పుడు లేస్తే సముదాయించి నిద్రపుచ్చటం మరొకళ్ళకు చేతనయ్యేది కాదు ఆయనకు తప్ప.

పాప తండ్రి చాలా బీదవాడు. పిల్లలు కలవాడు కాబట్టి ఆ అమ్మాయి అక్కడే సుఖపట్టుందని యీ విధంగా వాళ్ళకు ఒప్పచెప్పాడు. అసలు ఆ రెండు కుటుంబాల వాళ్ళకూ ఎంతో అన్యోన్యత ఏర్పడింది. ఈ అమ్మాయివల్ల అన్నదమ్ముల కెప్పుడెప్పుడు పేచీలు వస్తుఖు కాని వాళ్ల స్నేహితాన్ని చూస్తే ఎప్పటికయినా కావాలనుకున్నా విడిపడగలరా అన్పించింది.

మూడు నెలలుదాకా నేను వూళ్ళో నేను ఉద్యోగరీత్యా నేను వెళ్ళిరావల్సి వచ్చింది. జీవితంలో ఎన్నడూ జరగదు, జరగలేదు. అనుకుంది జరిగేటప్పటికి ఆశ్చర్యమేసింది.

వర్సన నాలుగురోజులు చూశాను. పాప ఆయన చేతుల్లోలేదు. ఇట్లా ఆపిల్ల లేకపోతే పొందాల్సిన దిగులూ విచారమూ ఆయన్లోలేవు. నాకీ వ్యవహారం అర్థంగా లేదు.

అసలు నిజానికి పాప కన్పించక పోయేటప్పటికి నాకే బోసిపోయినట్టుంది.

"పోనీ మనవాళ్లను పంపించరాదూ...సుబ్బారావుగారింట్లో ఎవరూ లేనట్లున్నారు. పాపస్థానం ఆక్రమించుకుంటారేమో!" అన్నాను నాభార్యతో ఆశగా లోపల వుద్దేశం అసలు సంగతి బయట పడాల్సని.

"బాగానే వుంది. వాళ్ళ కెందుకూ! కొన్ని నెలల్లో వాళ్ళకే పిల్లో పిల్లవాడో పుట్టారు" అంది ఏదో పనిచేస్తూ.

"అంటే"

"ఆవిడ కడుపుతో వుందండీ" అంది సాగదీస్తూ యింక నాకేం చెప్పలేదు.

అదా పాపతనిసంగతి! పాపం ఆవిడ గర్భవతి కావటం పాపకు ఎంత నష్టమయిందీ! ఇంక ఆపాప గతి యెట్లావుంటుందో ఆలోచిస్తే నాకే దిగులేసింది. దగ్గరదగ్గర సంవత్సరందాకా సుబ్బారావు గారి దగ్గర—పిల్లల ముక్కూ మొహమూ తెలేని సుబ్బారావుగారి దగ్గర—అల్లారు ముద్దుగా పెరిగిందాయెను! ఆ ముద్దులూ మురిపాలూ వాళ్ల నాన్న యింక తీర్చ లేడాయెను. కష్టసుఖం తెలేని వయస్సాయెను! తల్లిదండ్రుల పరిస్థితులు తెల్సుకుని అడగాలే అన్న విచక్షణలేని రోజులాయెను. పాపం అన్పించింది ఆ అమ్మాయి సంగతి ఆలోచిస్తే.

ఆసాయంత్రం పాప తండ్రి నాకగుపించాడు. ఎన్నడూలేంది ఆయనే పలకరించాడు. "ఏం ...ఎక్కడా కన్పట్టం లేదేం" అన్నాను. నిజానికి ఆయన్ని మా బజారున చూసి చాలారోజులయింది.

"మీకు తెలీదా ఏవిటి...ఆ యింట్లోంచి మేం లేచిపోయినాంగా" అన్నాడు.

"ఏం...ఎందుకని"

ఆయన కథలాగా చెప్పుకొచ్చాడు. "ఆయన్ని మేం వెళ్ళి పాపను దగ్గరకు తీయమని బ్రతిమాల లేదు. ఆయనంతట ఆయనే తీశాడు, పాపమీద వ్యామోహం కొద్దీ. ఈనాడు తన భార్య గర్భవతి కాంగానే ఏదో చిన్న సాకు కల్పించి విరోధం పెట్టుకుని దాన్ని దగ్గరకు తీయటం మానేశాడు.

ఆయన దాని స్నేహితం వదిలించుకోగల్గినా అది మట్టుకు ఆయనలేంది వూరుక్కునేది కాదు. ఆయన యెంత విసిగించుకుంటున్నా పాపమట్టుకు వాళ్లింటి కెళ్లేది. ఆయన కాదన్లేక పోయేవాడు.

ఎప్పుడయితే ఆయనకు పాపమీద ఆపేక్షపోయిందో మేం ఎంతో ఆపేవాళ్ళం పాపను వాళ్ల యింటికి పోకుండా. కాని దాన్ని పోనీయకుండా చేయటం మాకు సాధ్యమయ్యేది కాదు.

ఈ చిక్కులో దీన్ని తప్పించుకునేందుకు కాను ఆయన మాతో ఏదో బావిదగ్గర నీళ్ళు యెవరు ముందు తోడుకోవాలో అన్న స్వల్పవిషయంమీద పోట్లాట కల్పించుకున్నాడు. గోరంతల్ని కొండంతలు చేశాడు. మేం యెంత వెనక్కు తగ్గినా వాళ్ళు వూరుకోలేదు.

"చివరకు చూశారా ఎట్లా దించాడో...ఇష్టం లేకపోతే సరి" అన్నాను.

వుండండి మరి. ఆయన నాకు చేసిన ద్రోహం చెప్పనీయండి. దానికి చిరుతిండ్లూ, కొత్త చొక్కాలూ, ఆటవస్తువులూ విలాస విహారాలు అలవాటు చేశాడు—యిప్పుడు వస్తున్నాను అవన్నీ జరపలేక అసలు యిల్లు మార్చిందుకే అది దిగులు పడ్డది. ఇంకా ఇవన్నీ చెయ్యలేనని విసుక్కుంటె మరీ దిగులుపడుతుంది.

దానికి రోజూ కనిపెట్టాల్సి వస్తున్నదికదా. అంతటితో పోతే బావుణ్ణు. దాన్ని చూసి మిగతా పిల్లలుకూడా కొన్ని పెట్టమని మారాం చేస్తున్నారు. వీట్నన్నిటినీ తీర్చాలంటె నా తాహతేమిటో మీకు తెల్సుగదా అని తన కష్టాలు చెప్పుకున్నాడు.

ఆయన చెప్పిందాంట్లో రవ్వంతయినా అబద్ధం లేదు. ఇవన్నీ నేను కళ్ళారా చూస్తున్నవేనాయెను. పాపం ఆయనపని మరీ అన్యాయం ఐందే అని విచారించాను.

౨

కొన్నాళ్లయింతర్వాత జరిగిందిది. నిజంగా నా కళ్ళను నేను నమ్మలేకపోయినాను. ఆయనచేతుల్లో అమ్మాయి పాపేనా అన్పించింది.

అసలట్లాంటి విషయం యీ జన్మలో సంభవిస్తుందా అనుకున్నాను. నిన్నటిదాకా ఎంతో బద్ధవైరంతో వుంటున్నారు ఆ రెండు సంసారాల వాళ్ళూను. ఇవ్వాళ మళ్ళీ పాపను సుబ్బారావు గారి చేతుల్లో చూసేటప్పటికి ఆశ్చర్యపోయాను.

ఎంతో ఆలోచించాను దీనికి కారణం ఏవిటా అని. ఆ రెండుసంసారాలవాళ్ళకూ రాజీ ఏదన్నా కుదిరిందా అంటె అట్లాంటిది జరగటానికి వీల్లేకుండా వాళ్ళు పోట్లాడుకున్నారు. అంతగాఢంగా ఏర్పడ్డాయి మనస్పర్ధలు.

నాకు యింకో వూహా తట్టింది. ఆయన ఎన్నాళ్ళయిందో ఆ అమ్మాయిని చూసి అనుకుని ఒక పూటు పాపను చూడటానికని బజారు వెళ్ళి వుంటాడు. ఆయన్ని చూసి ఆ అమ్మాయి ఆయన్ని వెన్నంటివుంటుంది. తప్పని సరిఅయి వెంట తీసుకొచ్చాడేమో అనుకున్నాను.

కాని ఆవర్సన రెండురోజులు పాప నాకు వాళ్ళింట్లో కన్పించింది. మరి దీన్నిబట్టి నేను ఊహించింది నిజంకాదని తేలింది.

"మళ్ళా పాప వాళ్ళింటికే వస్తున్నదే" అన్నాను నా భార్యతో, దీనికి కారణం నాఅంతట నాకు తేలదని నిశ్చయం చేసుకుని.

"ఆ...ఎబార్షన్" అంది నాభార్య నవ్వుతూ అముక్క తెలుగులో చెప్పడానికి సిగ్గుపడిన దాని మోస్తరుగా.

ఇళ్లన్నీ కేవలం
టి. టి. ఇంగువమయం
సైన్స్‌పికే
టి టి
మిశ్రకి యింగువ